


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

ఆదివారం 29 జూన్ 2025 - పేజీలు 8


- సస్యరక్షణలో కీలకము కానున్న డ్రోన్లు
- పంట పొలాలపై పిచికారి డ్రోన్‌లు మేలు
- ఖరీఫ్ లోనే విస్తృత పరిశోధనలు
- 6 గంటల్లో 30 ఎకరాల్లో పిచికారి

## డ్రోన్లు వస్తున్నాయి..



# డోంట్ వర్రీ..!

వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు రాబోతున్నాయి. పంటల సాగులో కూలీల ఖర్చులు తగ్గించి రైతుకు అదనపు ఆదాయం దక్కేలా శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. అందులో భాగంగా సస్యరక్షణలో డ్రోన్లు వచ్చాయి.. మరో గత ఏడాది నుంచి రాష్ట్రవ్యాప్తంగా పంట పొలాలపై మందులు పిచికారిలో డ్రోన్లు భాగస్వామ్యం అయ్యాయని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. కాబోతున్నాయి. 6 గంటల్లో 30 ఎకరాల పంటపై సస్యరక్షణ మందులు పిచికారి చేస్తున్నాయి.. సస్యరక్షణకు భారీగా ఖర్చులు చేసి పెట్టుబడుల భారంతో నలిగిపోతున్న రైతాంగానికి భవిష్యత్తులో డ్రోన్ తో పిచికారి మేలు కలిగించబోతోంది. కీటక శాస్త్ర విభాగంలోని సీనియర్ శాస్త్రవేత్తలు డ్రోన్ పరికరం తయారీలో పాత్ర పోషిస్తున్నారు. ఒక కూలీ కి రోజుకు రూ. 400 ఖర్చు అవుతుండగా ఒక కూల్ చేసే పని పది నిమిషాల్లోనే డ్రోన్ పూర్తి చేస్తుంది..

- గుంటూరు జిల్లా నేటి దిన పత్రిక సూర్య బ్యూరో

తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న వ్యవసాయాన్ని బయటపడేయాలి. రైతులు సేద్యం చేసి ఉరేసుకొనే స్థితి మారాలి. దీనికి ఆ?ధునిక వ్యవసాయం ఒక్కటే పరిష్కారం. దీని కోసం సాంకేతిక పరిజ్ఞానంతో శాస్త్రవేత్తలు ప్రయోగాలు చేస్తున్నారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానాల్లో (ఆర్ఏఆర్ఎస) ఈ రంగంలో గణనీయమైన విజయాలు సాధించింది. ఇందులో అతి ముఖ్యమైనది డ్రోన్లతో సస్యరక్షణ. దీని వల్ల భవిష్యత్తులో ఉమ్మడి గుంటూరు జిల్లా రైతులకు ప్రయోజనం కలుగుతుందని వ్యవసాయ శాఖ అధికారులు భావిస్తున్నారు. వ్యవసాయంలో పాత పద్ధతులు మారాలి. అప్పుడే రైతులు కొత్త సవాళ్లను అధిగమించగలరు. ఈ దిశగా వ్యవసాయ శాస్త్రవేత్తలు విస్తృత పరిశోధనలు చేస్తున్నారు. వ్యవసాయంలో సస్యరక్షణ ఒక ముఖ్యమైన విషయం. ఇందులో కూలీల ఖర్చు భారీగా ఉంటుంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక ప్రత్యేకతల వల్ల రైతులు వ్యవసాయంలో ఇబ్బందుల్లో ఉన్నారు. సస్యరక్షణకు భారీగా ఖర్చు చేసి పెట్టుబడుల భారం కింద నలిగిపోతున్నారు. దీనికి పరిష్కారంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు డ్రోన్లను వినియోగించడానికి పరిశోధనలు చేస్తున్నారు. కొత్త వంగడాల రూపకల్పనలో, కొత్త వ్యవసాయ పనిముట్ల తయారీలో రాష్ట్రంలో కొన్ని వ్యవసాయ పరిశోధన ప్రాంతాలకు (ఆర్ఏఆర్ఎసకు) దేశవ్యాప్త గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

మిగతా 3వ పేజీలో



## యమపాశాలు కోనో కార్పస్ మొక్కలు..!

- ఉమ్మడి గుంటూరు జిల్లాలో హానిచేసే కోనో కార్పస్ మొక్కలు
- చర్మ, శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం
- రహదారుల పక్కన, పార్కులు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, స్కూళ్లు, కాలేజీల దగ్గర విరివిగా పెంపకం
- డిప్యూటీ సీఎం పవన్ ఆదేశించినా చర్యలు శూన్యం

**గుంటూరు/ పల్నాడు బ్యూరో**

పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు అని పెద్దలు చెప్పారు.. అందుకే ప్రభుత్వాలు రూ.కోట్లు వెచ్చించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపడుతున్నాయి. పచ్చని చెట్లతో గాలిలో ఆక్సిజన్ శాతం పెరిగి

మిగతా 3వ పేజీలో

### జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను

## ప్రణాళి కాబద్ధంగా అమలు చేయాలి

- అధికారులను ఆదేశించిన కేంద్రమంత్రి పెమ్మసాని
- జిల్లా అభివృద్ధి మానిటరింగ్ కమిటీ సమావేశం
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల సమన్వయంతో సక్రమంగా అమలు జరిగేలా పకడ్బందీ ప్రణాళిక ప్రకారం కృషి చేస్తున్నామని కేంద్ర గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా స్థాయి అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశంలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ , జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రీస్టీనా, శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, బూర్ల రామాంజనేయులు, గల్లా మాధవి, జీయంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు తో కలసి పాల్గొన్నారు. జిల్లాలో

మిగతా 3వ పేజీలో






## అన్న క్యాంటీన్ నిత్యం పర్యవేక్షించాలి : నగర కమిషనర్ ఆదేశం



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్**

అన్నక్యాంటీన్లను నోడల్ అధికారులు ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలని, క్యాంటీన్లలో ఆహార సరఫరాకి నిర్దేశిత సమయాన్ని పాటించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం ఆర్టీఓ ఆఫీస్ దగ్గరలోని అన్న క్యాంటీన్‌ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లను నోడల్ అధికారులు ప్రతి రోజు పరిశీలించి, మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు నిర్దేశిత సమయంలో ఆహారం అందించేలా, క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అక్షయపాత్ర సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. క్యాంటీన్లలో శుభ్రమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. క్యాంటీన్లలో ఆహార పదార్థాల నాణ్యత, సూచనలను క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలియచేయవచ్చుని, క్యూఆర్ కోడ్‌పై క్యాంటీన్‌కి వచ్చే వారికి తెలియ చేయాలన్నారు.

## సింగయ్య కు ఘన నివాళులర్పించిన వైసీపీ నేతలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గుంటూరు రూరల్ మండలం, వెంగళాయపాలెం గ్రామానికి చెందిన వైయస్ఆర్ సీపీ కార్యకర్త సింగయ్య దినకర్మ కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి, మాజీ ఎంపీ, పార్టీ సీనియర్ నేత మోదుగుల వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగయ్య చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, వైఎస్సార్ కాంగ్రెస్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, పార్టీ నేత కొలకలూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సమాచారంతో రావాలి

**కార్పొరేషన్ అధికారులను ఆదేశించిన మేయర్**
**రేపు కౌన్సిల్ సమావేశం**



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశానికి అధికారులు సమగ్ర సమాచారం, వివరాలతో హాజరు కావాలని నగర మేయర్ కోవెలమూడి రవీంధ్ర తెలిపారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి శనివారం కమిషనర్ చాంబర్‌లో సోమవారం జరగబోయే కౌన్సిల్ సమావేశంపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో సభ్యులు అడిగిన ప్రతి ప్రశ్నకు తగిన సమాధానం సమగ్ర వివరాలతో విభాగాధిపతులు సిద్దంగా ఉండాలన్నారు. ప్రధానంగా వార్డ్ ల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రతిపాదనలపై అవగాహన కల్గి ఉండాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులు గతంలో అడిగిన ప్రశ్నలకు యాక్షన్ టేకెన్ రిపోర్ట్ (ఏటిఆర్) సిద్దం చేయాలన్నారు. సమావేశంలో సభ్యుల ప్రశ్నలకు డీటెయిల్ రిపోర్ట్ తో సమాధానం ఇచ్చేలా ఉండాలన్నారు. సమావేశంకు విభాగాధిపతులు హాజరు కావడంతో పాటు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీ పరిధిలో కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలి

- మరణించిన జెడ్పీ టీచర్ల విషయంలో 2013 మెమోను సవరించాలి
- జెడ్పీ టీచర్లకు న్యాయం చేస్తానని డిప్యూటీ సీఎం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి
- ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ లో కరోనా సమయంలో మృతి చెందిన టీచర్ల కుటుంబాలకు వన్ టైమ్ సెటిల్మెంట్ క్రింద జెడ్పీ పరిధిలో కారుణ్య నియామకాలు తక్షణమే చేపట్టాలని ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్, ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. అమరావతి జేఏసీ లోని అన్ని సంఘాలతో కలిసి ఉమ్మడి గుంటూరు సమావేశాన్ని స్థానిక రెవెన్యూ భవన్ లో శనివారం నిర్వహించారు. సమావేశానికి ఏపీజేఏసీ జిల్లా అధ్యక్షుడు కనపర్తి సంగీతరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏపీజేఏసీ అమరాతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వంలో ప్రతి శాఖలో వేల సంఖ్యలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. కరోనా సమయంలో అందరి ప్రజలతోపాటు ప్రభుత్వ వైద్యులు, టీచర్లు, ఉద్యోగులు మరణించారని తెలిపారు. వీరిలో 2744 మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వారిలో 1488 మందికి ఉద్యోగాలు జిల్లా కలెక్టర్లు ఉద్యోగాలు కల్పించగా, ప్రభుత్వం మిగిలిన వారికి వన్ టైమ్ సెటిల్ మెంట్ కింద కారుణ్య నియామకాల కల్పించాలన్న ఏపీ జేఏసీ అమరావతి విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం జీవోఆర్టీ నంబర్ 1473 జీ.ఏ(సర్వీసెస్ ఏ) డిపార్ట్ మెంట్ తేదీ 26-07-23 ద్వారా కారుణ్య నియామకాలు కల్పించిందని తెలిపారు. ఆ సమయంలో ప్రభుత్వ నిబంధన మేరకు నియామకాలు ఆలస్యం కావడంతో ఏపీజేఏసీ 92 రోజులు పోరాటం చేసి వన్ టైమ్ సెటిల్మెంట్ జీవో సాధించిందని తెలిపారు. దీంతో 836 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇప్పించగలిగామని, ఇది ఏపీజేఏసీ పోరాట ఫలితమేనని స్పష్టం చేశారు. దీంతోపాటు ఆర్టీసీలో మరణించిన 1200 మందికి కూడా సచివాలయాల్లో ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ మెమో నంబ ర్ టి ఆర్ బి01- ట్రాన్స్కో , ఆర్ టి సి/1/2022-%ఉ్రా% - 11 తేదీ 16.2.2022 ద్వారా ఉద్యోగాలు ఇప్పటించగలిగామని తెలిపారు. అయితే ఇదే జీవోలో లోకల్ బాడీస్ కు కారుణ్య నియామకాలు ఆయా డిపార్ట్ మెంట్లలో మాత్రమే కల్పించాలనే క్లాజ్ చేర్చడంతో జిల్లా పరిషత్ టీచర్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని వెల్లడిం చారు. ఈ క్రమంలో సుమారు 4,5 సంవత్సరా లుగా కారుణ్య నియామకాలు లేక మృతి చెందిన టీచర్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నాయని తెలిపారు. గురువుల పాత్రలో ఉండి మంచి సమాజాన్ని నిర్మించే వారి కుటుంబాల జీవన స్థితి నేడు దీనంగా మారిందని చెప్పారు. సంక్రాంతి సమయానికల్లా జెడ్పీ పరిధిలోని టీచర్లకు కారుణ్య నియామకాలు చేపడతామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఇప్పటి అమలు జరగకపోవడంతో ఆయా కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని వివరించారు. తల్లిగానీ, తండ్రిగానీ టీచర్ వృత్తిలో ఉన్నప్పుడు కుటుంబం సంతోషంగా గడిచిపోయిందని, వారు మరణించడంతో ఆయా కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున రాష్ట్రంలో జెడ్పీ పరిధిలోని మరణించిన టీచర్ల విషయంలో మెమో 4.12.2013ను సవరించి వన్ టైమ్ సెటిల్మెంట్ కింద ఖాళీలు ఉన్న ఇతర ప్రభుత్వ శాఖల్లో కారుణ్య నియామకాలు చేపట్టి ఆదుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను బొప్పరాజు కోరారు. దీని కోసం ఏపీజేఏసీ అమరావతి పోరాటం చేస్తోందని వెల్లడించారు. అన్ని కుటుంబాలకు న్యాయం జరిగే వరకు తాము పోరాడతాని స్పష్టం చేశారు. ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర సెక్రటరీ జనరల్, ఏపీపీటీడీ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదర్ రావు మాట్లాడుతూ మొదటి నుంచి ఉద్యోగులకు ఏ కష్టమొచ్చినా పోరాట జెండా ఎత్తుకునేది ఏపీజేఏసీ అమరావతి మాత్రమేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర మహిళా విభాగం చైర్ పర్సన్ పారె లక్ష్మి, సెక్రటరీ జనరల్ పొన్నూరు విజయలక్ష్మి, ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకటరాజేష్, సిటీ జేఏపీ చైర్మన్ రవి ప్రసాద్, కో ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్, రాష్ట్ర నాలుగో తరగతి అధ్యక్షులు ఎస్ మల్లేశ్వరరావు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుబాబు, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ అనుపమ, ఏపీఆర్ఎస్ఏ గుంటూరు జిల్లా అధ్యక్షులు పీఏ కిరణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహిళా విభాగం చైర్ పర్సన్ భువనేశ్వరి, పల్నాడు జిల్లా చైర్మన్ నాగమల్లేశ్వర రావు, మహిళా విభాగం చైర్ పర్సన్ అనురాధ, బాపట్ల జిల్లా చైర్మన్ సురేష్, ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, మహిళా విభాగం చైర్ పర్సన్ రజని ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# మోసపోయేందుకు ప్రజలు సిద్ధంగా లేరు జగన్ రెడ్డీ

- ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ
- రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో' అంటూ వైసీపీ వ్యాఖ్యానించడం సిగ్గుచేటు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

అప్రతిహతంగా దూసుకుపోతున్న కూటమి ప్రగతి పాలనను జగన్ జీర్ణించుకోలేకపోతున్నారని రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ సంస్థ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ శనివారం విమర్శించారు . ఆయన మాట్లాడుతూ . కూటమి హామీల అమలును ప్రశ్నిస్తూ ప్రజల్లో మొసలి కన్నీరు కార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం వింతల్లోకెల్లా వింత! ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలను నిలువునా ముంచిన జగన్‌రెడ్డి... తానే ప్రజోద్ధారకుడినంటూ జనంలోకి రావడం విడ్డూరాల్లోకెల్లా విడ్డూరం! 'రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో' అంటూ వైసీపీ నాయకులు ప్రజల వద్దకు వెళ్లడం సిగ్గుచేటుని మన్నవ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అబద్ధాలు జనానికి తెలీంది కాదు. గద్దెనెక్కిన వారంలోనే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు చేస్తానని ఇచ్చిన హామీని ఐదేళ్లలోనూ నిలబెట్టుకోలేకపోయారు. ప్రతి జనవరి 1న జాబ్ కేలండర్ విడుదలంటూ హామీ ఇచ్చి.. ఐదేళ్ల పదవీకాలంలో ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేక పోయారు. అబద్ధాల రాజకీయం, మోసకారి పాలననే నమ్ముకున్న జగన్... సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని దశలవారీగా అమలు చేస్తానని అక్క చెల్లెమ్మలకు వాగ్దానం చేశారు. మద్యపాన నిషేధం అమలు మాట అటుంచి.. నాసిరకం మద్యంతో అక్కచెల్లెమ్మల మాంగల్యాలను పుటుక్కున తెంపేశారు. మునుపటి చంద్రబాబు సర్కారు. జనంపై విద్యుత్ బిల్లుల భారం మోపారని అవాస్తవాలపై నానా యాగీ చేసిన జగనే.. గద్దెనెక్కగానే 'ట్రూ అప్'లు, 'ఇంధన సర్దుబాట్లు' సాకుతో బాదుడే బాదుడుకు పాల్పడిన విషయాన్ని మరిచినట్లున్నారు. 45 ఏళ్లకే సామాజిక భద్రతా పింఛను ఇస్తానని ఇచ్చిన హామీ ఏమైంది? జగన్ జమానా మొత్తం అబద్ధాల అమలుతో జనాన్ని పల్టీలు కొట్టించించి నిజం కాదా? అబద్ధాల మీద అబద్ధాలతో రికార్డుల మీద రికార్డుల బద్దలుకొట్టిన అపసవ్య పాలకుడికి.. కూటమి హామీల అమలును ప్రశ్నించే హక్కెక్కడిది? ఇచ్చిన మాటమేరకు ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూనే.. సంక్షేమ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోన్న కూటమి సర్కారుపై అబండాలు వేయడం సమంజసమా? జగన్ జమానాలో రాజ్యాంగ వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. శాంతిభద్రతలు మంటగలిశాయి. ప్రశ్నించిన ప్రతి ఒక్కరిపై కేసులుపెట్టి లాఠీలతో కుళ్ల బొడిపించిన ఘట్టాలను ప్రజలింకా మరువలేదు. అప్పుడు అధికారమదాన్ని ప్రదర్శించి.. అది కాస్తా చేజారక అమయకత్వాన్ని ప్రదర్శిస్తే నమ్మడానికి ప్రజలు అమాయకులు కాదు. జగన్ విధ్వంసం నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న రాష్ట్రం.. కూటమి ప్రగతి పాలనలో వికాశం దిశగా అడుగులేస్తోంది. జగన్ కంటగింపునకు కారణమిదే! కూటమి ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలవ్వడం లేదంటూ విష ప్రచారానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్న జగన్.. తన పాలనలో ఎన్ని హామీలు అమలయ్యాయో ప్రజా ప్రశ్నలకు ముందు సమాధానం చెప్పాలి. ఏడాదికే ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెల్లుబుకుతోందని పచ్చి అబద్ధాలను భుజాన మోసుకొస్తున్న జగన్.. తన పాలనా వైఫల్యాలను ప్రజలు మళ్లీమళ్లీ గుర్తు చేసుకునేలా చేస్తున్నారని గ్రహించకపోవడం వైసీపీ గ్రహపాటు, ప్రభుత్వ వనరులను కొల్లగొట్టి, నాసిరకం మద్యం సరఫరా చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన జగన్ రెడ్డి.. ఇప్పుడు ప్రవచనాలు పలికితే వినేందుకు ప్రజలు సిద్ధంగా లేరు. అపర సత్యహరిశ్చంద్రుడినంటూ జగన్ పలుకుతున్న అర్థంలేని డాంబికాలు వినడానికే రోత పుట్టిస్తున్నాయి. చెయ్యాల్సిన దురాగతాలన్నీ చేసేసి.. రాక్షస పాలనతో రాష్ట్రాన్ని విధ్వంసానికి గురిచేసి.. ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి, పత్రికా స్వేచ్ఛ గురించి, అణచివేతల గురించి మాట్లాడటం - దెయ్యాలు వేదాలు వల్లించడమే! తన ఉనికే ప్రశ్నార్థకమైందన్న ఉక్రోషంతోనే కూటమి పాలన బురదజల్లే ఉద్యమాలకు శ్రీకారం చుట్టారు. కూటమి పాలనలో అణచివేతలు పెరిగాయంటూ - , గంజాయి బ్యాచ్, రౌడీలను వెనకేసుకొస్తూ.. ప్రజలను మభ్యపెట్టడం సాధ్యం కాదని జగన్ గుర్తెరగాలి. ప్రజాస్వామ్యంలో ఉన్నామన్న వాస్తవాన్ని మరచి నియంతలా వ్యవహరించిన జగన్.. ఇప్పుడు ఇదెక్కడి ప్రజాస్వామ్యమంటూ గగ్గోలుపెట్టే మేకవన్నె వ్యవహారాలను దగాపడిన ప్రజలు ఎప్పటికీ నమ్మరుగాక నమ్మరు. ఏడాది కూటమి పాలనలో విధ్వంసంనుంచి వికాశం దిశగా ఆంధ్ర అడుగులేస్తుందన్నది వాస్తవ దృశ్యం. కూటమి ఇచ్చిన హామీలు 70శాతం పైన అమల్లోకి వచ్చాయన్నది పిచ్చినిజం. ప్రజల ముందు కెళ్లేముందు ప్రజాభిప్రాయాన్ని సేకరించు కోవడం జగన్‌కు ఎంతైనా శ్రేయస్కరమని మన్నవ మోహన కృష్ణ హితవు పలికారు.

# జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రణాళి కాబద్ధంగా అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ రహదారుల ప్రాజెక్టులు, ఆర్వోబీలు, ఆర్ యూ బీలు, అమృత్ పథకం, జల్ జీవన్ మిషన్, అయూష్మాన్ భారత్ , సూర్య ఘర్ , ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం అమలు తీరుపై సంబంధిత శాఖ అధికారులతో కేంద్ర గ్రామీణ అభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ , శాసన సభ్యులు సమీక్ష నిర్వహించి సూచనలు అందించారు. ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణ అభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో జల్ జీవన్ మిషన్ పనుల తీరుపై నియోజకవర్గాల వారీగా క్షేత్ర స్థాయిలోని వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా వివరాలు అందించాలన్నారు. పీఎం సూర్యఘర్ యూనిట్లు ప్రతి ఒక్కరు ఏర్పాటు చేసుకునేలా గ్రామ స్థాయిలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు కల్పించాలన్నారు. ప్రధాన మంత్రి అవాస్ యోజనా, జల్ జీవన్ మిషన్, పీఎం సూర్యఘర్ పథకాలపై సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలపై తదుపరి మూడు నెలల తరువాత జరిగే దిశ సమావేశం నాటికి నిర్దేశించిన మేరకు అధికారులు చర్యలు తీసుకొని నివేదికలు అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ పీఎం సూర్యఘర్ పథకంకు సత్వరమే రుణాలు మంజూరు చేసేలా బ్యాంకర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకంలో అనర్హులను గుర్తించేందుకు ప్రత్యేకంగా సర్వే నిర్వహిస్తున్నామన్నారు. రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీటి పథకం ఫిల్టరేషన్ ప్లాంట్ లు శుభ్రపరచాలన్నారు. పీఎం సూర్యఘర్ పథకం యూనిట్ల ఏర్పాటుకు పీపీపీ పద్దతిలో చర్యలు తీసుకోవాలన్నారు.

శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జాతీయ రహదారి టోల్ ప్లాజా వద్ద ప్రజా ప్రతినిధుల వాహనాలకు క్యూలైన్ లో కాకుండా ప్రత్యేకంగా దారిని ఏర్పాటు చేయాలన్నారు. జల్ జీవన్ మిషన్ పనులు గత ప్రభుత్వ హయంలో నియోజకవర్గంలో అస్తవ్యస్తంగా జరిగాయని, దీనిపై పూర్తి స్థాయిలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించాలన్నారు.

శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ అమృత్ 1.0 లో మంజూరు చేసిన గోరంట్ల రిజర్వాయర్ పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం ఇళ్ళ నిర్మాణానికి లే అవుట్ లకు సేకరించిన భూములలో నిరుపయోగంగా ఉన్న వాటిని తిరిగి వినియోగించుకునేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించాలన్నారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం పనులలో జరిగిన అవినీతిపై పూర్తి స్థాయిలో విచారణ చేయాలన్నారు.

సమావేశం అనంతరం కేంద్ర గ్రామీణ అభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాస్థాయి అభివృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ కమిటీ ( దిశ) సమావేశం ప్రజా ప్రతినిదులు, అధికారులతో నిర్వహించి అవసరమైన సూచనలు అందించటం జరుగుతుం దన్నారు. ముఖ్యంగా జిల్లా జాతీయ రహదారుల ప్రాజెక్ట్సుకు సంబంధించి గొల్లపూడి నుంచి చినకాకాని వరకు నిర్మిస్తున్న వెస్ట్రన్ బైపాస్ పనులు 90 శాతం వరకు పూర్తి అయ్యాయని, సెప్టెంబరు నాటికి నూరు శాతం పనులు పూర్తి అవుతాయన్నారు. ఎయిమ్స్ వద్ద జాతీయ రహదారి నుంచి అప్రోచ్ రోడ్డు పనులు అక్టోబరు నాటికి పూర్తి అవుతాయన్నారు. అమరావతి రింగు రోడ్డు పనులు , వినుకొండ అమరావతి రోడ్డు, గుంటూరు %-% నిజాంపట్నం రోడ్డు పనులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో పరిశీలించాల్సిన అంశాలపైన చర్చించటం జరిగిందని, పనులు వేగవంతం అయ్యేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రైల్వేకి సంబంధించి నందివెలుగు, పేరేచర్ల, ఇన్నర్ రింగ్ రోడ్డు వద్ద మంజూరు చేసిన అర్వోబీ పనులు ప్రారంభించటానికి, సంజీవయ్యనగర్, శ్యామల నగర్, నెహ్రూనగర్ %-% సీతానగరం ఆర్వోబీ నిర్మాణ పనులు వేగవంతం చేయటం జరుగుతుందన్నారు. అమృత్ 2.0 ద్వారా మంజూరు చేసిన త్రాగునీటి సరఫరా పనులకు టెండర్లు పిలవటం జరిగిందని, అగష్టు 15 నాటికి పనులు ప్రారంభించేలా అధికారులతో చర్చించటం జరిగిందన్నారు. అమృత్ 1.0 లో పెండింగ్ పనులను నాలుగు నెలల్లో పూర్తి చేసేలా నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా జిల్లాలో 722 పనులు మంజూరు కాగా వీటిలో ఇప్పటికీ పనులు ప్రారంభించని 400 పనులను ప్రభుత్వం రద్దు చేసిందని, దాదాపు 300 పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. జల్ జీవన్ మిషన్ తో స్థిరమైన మంచి నీటి వనరులతో గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి పైపులైన్లు త్రాగునీరు సౌకర్యం కల్పించాల్సి ఉండగా , గత ప్రభుత్వం పరిమితమైన నీటి వనరులతోనే పనులను నిర్వహించారని, వీటిని సరిచేయాల్సిన అవసరం ఉందని, అదే విధంగా పనులు నిర్వహించిన కాంట్రాక్టర్లుకు రూ. 10 కోట్ల వరకు బిల్లులు చెల్లించాల్సి ఉందని, దీనిపై ముఖ్యమంత్రి స్థాయిలో సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. పీఎం సూర్యఘర్ కు జిల్లాలో 7.8 లక్షల కుటుంబాలు అర్హులని, వీరిలో ప్రస్తుతం 1.10 లక్షల మంది పీఎం సూర్యఘర్ దరఖాస్తు చేసుకున్నారని, పది శాతం ఇప్పటికే వెండర్స్ కు మ్యాపింగ్ చేయటం జరిగిందన్నారు. నియోజవర్గం లేదా పార్లమెంట్ పరిధిలో పీపీపీ పద్దతిలో యూనిట్లు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. పీఎం సూర్యఘర్ కు బ్యాంకర్లు వెంటనే రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. జిల్లాలో అయుష్మాన్ భారత్ ద్వారా ఇప్పటికే ఆరు లక్షల మందిని నమోదు చేశామని, ఇంకా 3.6 లక్షల మంది నమోదు చేయాల్సి ఉందని, రానున్న రెండు నెలల్లో నమోదు ప్రక్రియ పూర్తి అయ్యేలా వైద్యారోగ్యశాఖ అధికారులకు సూచనలు అందించామన్నారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం ద్వారా నిర్మించిన లే అవుట్ల లో గత ప్రభుత్వంలో కనీస సౌకర్యాలు కల్పించక పోవటం వలన ప్రజలు నివాసానికి అనుకూలంగా లేక నిరుపయోగంగా ఉన్నాయన్నారు. అనర్హులకు ఇళ్ళ కేటాయింపు, లే అవుట్ అభివృద్ధి పనులలో అవినీతి, నాసిరకం నిర్మాణాలు, లే అవుట్లలో సామగ్ర చోరి తదితర అంశాలపై పూర్తి స్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. లే అవుట్లలోని ఇళ్ళలో ప్రజలు నివసించటానికి వీలుగా కల్పించాల్సిన మౌలిక సౌకర్యాలు, రవాణా సౌకర్యాలపై సంబంధిత శాఖల అధికారులను పూర్తి నివేదిక అందించాలని ఆదేశించటం జరిగిందన్నారు.

సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతి బసు, జాతీయ రహదారులు, రైల్వే, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# యమపాశంగా మారిన కోనో కార్పస్ మొక్కలు..!

(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. ఐతే అన్ని రకాల చెట్లు మానవులకు మంచి చేస్తాయంటే పొరబాటే. మానవాళితో పాటు పర్యావరణానికి కూడా ముప్పుగా పరిణమిస్తాయని చెబుతున్నారు. అలాంటి ప్రమాదకరమైన మొక్కల్లో "కోనో కార్పస్" అనే మొక్క ఒకటి. పల్నాడు జిల్లా లో పలుచోట్ల.. అందరికీ అర్థమయ్యేలా చెప్పాలంటే ప్రస్తుతం ముఖ్యంగా గుంటూరు జిల్లాలో కార్పొరేషన్ పరిధిలో కొన్ని చోట్ల రోడ్ల పక్కన, డివైడర్లపైనా విరివిగా ఈ మొక్కలను నాటారు. పచ్చదనం, అందం కోసం ఈ మొక్కలను విరివిగా పెంచారు. అందం సంగతి అటుంచితే వీటివల్ల జరిగే నష్టమే అధికమ టున్నారు నిపుణులు. ఈ చెట్లకు దుబాయ్ చెట్లు అనే పేరు కూడా ఉందంటున్నారు. ఇవి ఎక్కువగా అమెరికా ఖండంలోని తీరప్రాంతాల్లో పెరుగుతాయని అంటున్నారు. దీనికి వేగంగా పెరిగే లక్షణం ఉండడంతో పాటు పచ్చగా, అందంగా, శంకు ఆకారంలో కపిస్తుంది. ముఖ్యంగా అరబ్ దేశాల్లో ఇళ్లపై దుమ్మపడకుండా ఉండేందుకు ఈ చెట్లను పెంచుతారంట. వేగంగా ఆకర్షణీయంగా పెరుగుతున్న ఈ మొక్కను నర్సరీల నిర్వాహకులు,



ఇతర ల్యాండ్ స్కేప్ ఆర్టిస్టులు ఇండియాకు దిగుమతి చేశారు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వెంచర్లు ఆకర్షణీయంగా కనిపించేందుకు ఈ మొక్కలనే ఎంచుకుంటున్నారు. ఆ తర్వాత రోడ్లు అందంగా కనిపిస్తాయనే ఉద్దేశంతో డివైడర్లు, ఫుట్ పాత్‌ల పక్కన ఈ చెట్లను నాటుతున్నారు.

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పినా..**

ఇటీవల ఏపీలో వన మహోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కోనో కార్పస్ చెట్లు, మొక్కలు చాలా డేంజర్ అన్నారు. కోనోకార్పస్ వంటి మొక్కల వల్ల అనార్థాలు ఉన్నాయని.. దాని వల్ల ఎలాంటి ఉపయోగాలు లేవన్నారు. ఈ కోనోకార్పస్ మొక్కలను పశువులు తినవు.. పక్షులు గూడుపెట్టుకోవని చెప్పుకొచ్చారు. ఈ చెట్లకు క్రిమికీటకాలు రావని.. పక్షులే దూరంగా ఉండే ఈ మొక్కలను పెంచడం మంచిది కాదన్నారు. ఈ చెట్లు, మొక్కలు ఉన్న చుట్టుపక్కల ఉన్నవారికి శ్వాస సంబంధ సమస్యలు వస్తాయని.. ఇప్పటికే అరబ్ దేశాలే కోనో కార్పస్ మొక్కల్ని నిషేధించారన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి.. సామాజిక బాధ్యతగా ఈ మొక్కను నాటడం మానేయాలని పిలుపునిచ్చారు. అధికారులు కూడా వారి వారి పరిధిలో నాటిన కోనోకార్పస్ మొక్కలను తీసివేయాలని ఆదేశించారు. ఈ మొక్కల స్థానంలో దేశీయ మొక్కల్ని నాటాలని అప్పట్లోనే డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.

## ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన కలెక్టర్



గుంటూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు త్రైమాసికా తనిఖీలలో భాగంగా శనివారము ఉదయం గుంటూరు కలక్టరేట్ ఆవరణలోని ఇవియంలు భద్రపరిచిన గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి పరిశీలించారు. సిసిటివి పనితీరు, అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు. ఈవియంల భద్రత విషయంలో రాజీపడకుండా అవసరమైన అన్ని భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ షేక్.ఖాజావలి, గుంటూరు ఆర్డీఓ కె.శ్రీనివాస రావు అడిషనల్ ఫైర్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, ఆర్ అండ్.బి సివిల్ డి.ఈ.ఈ.ఏ. నాగేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎలక్ట్రికల్ ఏ.ఇ.శ్రీరామ మూర్తి , కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బిల్లా సునీల్, డిడిపి పార్టీ తరపున ఓంకార్, బిజెపిపార్టీ తరపున వై.వి.సుబ్బారావు, బీఎస్పీపార్టీ తరపున చిరతనగండ్ల వాసు, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్కిస్ట్) వై. నేతాజీ, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎలెక్షన్ సెక్షన్ పర్యవేక్షకులు మల్లేశ్వరి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రోన్లు వస్తున్నాయి... డోంట్ వర్రీ..!

(మొదటి పేజీ తరువాయి)

అనుసంధానంగా రాష్ట్రీయ కృషి విజ్ఞాన యోజన పథకం కింద తక్కువ ఖర్చుతో డ్రోన్లను ఉపయోగించి, తక్కువ సమయంలోనే ఎక్కువ విస్తీర్ణంలోని పంటకు క్రిమిసంహారక మందులు స్ప్రే చేసేందుకు కొన్ని జిల్లాల్లో ప్రయోగాలు జరుగుతున్నాయి. ఆర్ఏఆర్ఎస్ అధికారుల నేతృత్వంలో కీటక విభాగం సీనియర్ శాస్త్రవేత్త ల ఆధ్వర్యంలో డ్రోన్ల వినియోగంపై విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయి.

**6గంటల్లో 30 ఎకరాలకు పురుగుమందులను**

డ్రోన్ వినియోగంతో ఏ సమయంలోనైనా, ఏ పంటకైనా సులభంగా స్ప్రే చేయవచ్చు. తక్కువ ఖర్చుతో.. అంటే ఒక కూలీకి ఇచ్చే రూ.400తో ఒక ఎకరానికి కేవలం 10నిమిషాల్లో స్ప్రే పూర్తి చేయవచ్చు. డ్రోన్లతో అన్ని రకాల పురుగు, కలుపు మందులు, ఆర్గానిక్ ద్రవణాలు, నీటిలో కరిగే ఎరువులను కూడ స్ప్రే చేయవచ్చు. కేవలం 6గంటల్లో 30ఎకరాల పంటకు స్ప్రే చేయవచ్చని శాస్త్రవేత్తల పరిశోధనల్లో వెల్లడైంది. సాధారణంగా ఎకరా పొలానికి పురుగు మందులు పిచికారి చేయాలంటే 200 లీటర్ల నీరు అవసరం. అయితే డ్రోన్ ద్వారా కేవలం 10నుంచి 14లీటర్ల నీరు మాత్రం సరిపోతుంది. ఏ పంట మీద అయినా సరే 2-3 అడుగుల ఎత్తులో పొలమంతా సమానంగా స్ప్రే చేయడం డ్రోన్‌లతోనే సాధ్యమని వెల్లడైంది. పిచికారిలో 95శాతం నీటిని, 95శాతం సమయాన్ని, 25-40శాతం మందు ద్రావకాన్ని ఆదా చేస్తూ, తద్వారా పెట్టుబడి ఖర్చును కూడ తగ్గించుకోవచ్చని రుజువైంది. మందు మోతాదు 4వంతు తగ్గడం వల్ల పర్యావరణానికి కలిగే కాలుష్యాన్ని కూడ నివారించవచ్చు. వరిలాంటి పంటల్లో కూడ సుడిదోమలాంటి మొండి పురుగులను డ్రోన్ పిచికారి ద్వారా సమర్థవంతంగా నివారించవచ్చు. పురుగుల మందుల వాడకం ద్వారా రైతుల్లో వచ్చే అనారోగ్య సమస్యలు, దుష్ప్రభావాల నుంచి తప్పించవచ్చు.

**వచ్చే ఖరీఫ్ నుంచి పూర్తిస్థాయి పరిశీలనకు ఏర్పాట్లు**

వచ్చే ఖరీఫ్‌లో ఆర్ఏఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగే అన్ని పంటల క్షేత్రస్థాయి పంట పొలాల్లో డ్రోన్ ద్వారానే పిచికారి చేయాలని నిర్ణయించారు. విస్తృత పరిశోధనలు జరుగుతున్న నేపథ్యంలో ఖరీఫ్ సీజన్‌లో సాగయ్యే వివిధ పంటలపై ఆశించే క్రిమి కీటకాల నివారణకు తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో, తక్కువ నీటితో పురుగు మందుల పిచికారి చేసి రైతుల్లో అవగాహన పెంచేందుకు శాస్త్రవేత్తలు కార్యాచరణకు శ్రీకారం చుట్టారు.

**డ్రోన్ పనిచేసే విధానాన్ని కూడా శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు**

జీపీఎస్, ఆటో పైలెట్ సహాయంతో రిమోట్ ద్వారా లేదా ఎల్‌సీడీ మొబైల్‌లో అగ్రిమీట్ / అగ్రి అసిస్టెంట్ యాప్ ద్వారా ముందుగా పొలంపైన సెట్ చేసిన ఎత్తులో నిర్దిష్టమైన వేగంతో, నిర్దిష్టమైన దిశలో పిచికారి చేసేందుకు డ్రోన్‌కు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తారు. ప్రస్తుత మార్కెట్‌లో స్థాయిని బట్టి ఒక డ్రోన్ ధర రూ.3 నుంచి రూ.12 లక్షల వరకు అందుబాటులో ఉన్నాయి. 12-16వేల ఎంఏహెచ్ లిథియం పాలిమార్ బ్యాటరీతో 10లీటర్ల డ్రమ్ము, ఒక జత బ్యాటరీతో డ్రోన్ బరువు 13 కేజీల వరకు ఉంటుంది. ఒకసారి ఒక జత బ్యాటరీతో ఒక ఎకరానికి కేవలం 10 నిమిషాల్లో పిచికారి పూర్తి చేయవచ్చు. సిగ్నల్ పోయిన, మందు అయిపోయిన, బ్యాటరీ తగ్గిపోయిన, పిచికారి పూర్తయినా డ్రోన్ మొదట ఉన్న చోటకే తిరిగి వస్తుంది. డ్రోన్ ద్వారా పిచికారి పూర్తి చేసినది, ఇంకా చేయాల్సింది, చేస్తున్న ప్రదేశాన్ని మొబైల్ యాప్‌లో ఎరుపు, పసుపు, ఆకుపచ్చ రంగుల్లో చూడవచ్చు. దీన్ని వినియోగించే వ్యక్తికి ప్రభుత్వ క్లియరెన్స్‌తో పాటు డీజీసీఏ వారి నుంచి అనుమతి తప్పనిసరి.

**రైతులకు ఎంతో ఉపయోగకరం**

డ్రోన్ స్ప్రే రైతులకు ఎంతో మేలు చేస్తుంది. రైతులకు ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు కృషి చేస్తున్నాం. డ్రోన్ వినియోగం ద్వారా పురుగు, తెగుళ్లు కనిపించిన వెంటనే పిచికారి చేసి వ్యాప్తిని అరికట్టేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. మొక్కలకు ఏమాత్రం నష్టం వాటిల్లకుండా, పొలంలో దిగకుండా దూరం నుంచే సమర్థవంతంగా పిచికారి చేయవచ్చు. డ్రోన్‌తో పిచికారి వల్ల యువతకు కూడ ఉపాధి దొరుకుతుంది. పరిశోధనల ఫలితాలను విశ్వ విద్యాలయానికి నివేదించిన అనంతరం స్థానికంగా రైతులకు డ్రోన్ స్ప్రే సేవలను బాడుగ రూపంలో అందించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.



## కొలతల ప్రకారం ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి : ఏపీవో కోటమ్మ

పెద్దకూరపాడు (మేజర్ న్యూస్): కేటాయించిన కొలతల ప్రకారం పనులు నిర్వహించాలని పనికి తగిన వేతనం పొందవచ్చునని ఏపీవో కోటమ్మ తెలిపారు. మండలంలోని విజయనగరం గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమర్జెన్సీ కిట్లను ఏర్పాటు చేసుకోవాలని ఆమె తెలిపారు. అధికంగా ఎండలు ఉన్నాయని త్రాగునీరు ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ తనిఖీలలో ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ .ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకుని శనివారం దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పొగాకు వాడకం వలన సంభవించే పరిణామాలను పి హెచ్ సి వైద్యులు, రహమాన్ విద్యార్థులకు వివరించారు. పొగాకు వాడకం వలన సంభవించే దుష్పరిణామాలు పై విద్యార్థులకు వ్యాసరసిన పోటీలు నిర్వహించారు .పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ,బ్యాగు. లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కాజా లక్ష్మీనారాయణ ,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి వంకదారు సుబ్బారావు ,సిహెచ్ఓ స్వాతి ,జూనియర్ అసిస్టెంట్. ఖాన్ పాఠశాల హెచ్ఎం ఎం జయరత్న రాణి ,వసంత లక్ష్మి ,ఆశా కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టు సౌజన్యంతో పదో వార్డులో నూతన బోరు పంపు ఏర్పాటు



మేజర్‌న్యూస్,చిలకలూరిపేట:చిలకలూరిపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు అసిస్టు సౌజన్యంతో పట్టణంలో 10 వ వార్డు పరిధిలోని బెల్జియం కంపెనీ ప్రక్కన ఉన్న ప్రజలకి నీరు అందించే లక్ష్యంగా బోర్ వెయ్యడం జరిగిందనీ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు అబ్దుల్ మజీద్ .షేక్ కరిముల్లా. మహ్మద్ రఫీ. షేక్ ధరియావలి తాజు.బాజీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని పొగాకు మొత్తం కొనాలని సీఎం ఆదేశించారు - ప్రత్తిపాటి

మేజర్‌న్యూస్: చిలకలూరిపేట: ప్రభుత్వాన్ని కోరిన వెంటనే వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా అధికార యంత్రాంగం స్పందించి చిలకలూరిపేటలో బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పొగాకు నిల్వల్ని రైతులవద్ద నుంచి పూర్తిగా క్లియర్ చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డ్ లో మార్క్ ఫెడ్ పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభించి, రైతులతో మాట్లాడారు. అనంతరం ప్రభుత్వం నుండి సబ్సిడీ తో డ్రోన్ ను లబ్ధిదారులకు అందజేసి, పనితీరును పరిశీలించారు. అనంతరం ప్రత్తిపాటి రైతులు.. వ్యాపారుల్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం ఇప్పటికే పొగాకు కొనుగోళ్ల నిధులు రూ. 300కోట్లవరకు విడుదల చేసిందన్నారు. రైతులు వచ్చే ఏడాది పొగాకు సాగు చేపట్టకూడదని, కంపెనీలు కొనుగోలు చేయకుండా గతేడాది మోసించినందున ఇకపై రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. పొగాకు కేంద్రాలకు తీసుకొచ్చే బేళ్లను ఏ గ్రేడ్ కు ఆ గ్రేడ్ వర్గీకరించి రైతులు జాగ్రత్తగా తీసుకురావాలని, అప్పుడే మంచి ధర లభిస్తుందని ప్రత్తిపాటి సూచించారు. గ్రేడ్ లుగా వర్గీకరించకుండా అంతా కలిపి తీసుకొచ్చి.. మరలా యావరేజ్ ధర లభించిందని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తే ఉపయోగం లేదన్నారు. క్వాలిటీని బట్టి కిలో రూ. 90.. రూ. 120కి కొనాలని ఇప్పటికే అధికారులు, వ్యాపారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని ప్రత్తిపాటి తెలిపారు. చిలకలూరిపేట సహా మొత్తం మూడు మండలాల పరిధిలో 99వేల క్వింటాళ్ల పొగాకు ఉందని, రైతులవద్ద ఉన్న మొత్తం పంటను మార్క్ ఫెడ్ ద్వారా అధికారులు పూర్తిగా కొనాలని ప్రత్తిపాటి సూచించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుకు రైతులకు న్యాయం చేయాలనే తపన ఉందని, రెండో కొనుగోలు కేంద్రాన్ని చిలకలూరిపేటలో ఏర్పాటు చేయాలని చెప్పిన వెంటనే ఆచరణలో పెట్టారని ఎమ్మెల్యే ప్రశంసించారు.

**రోడ్డు నిర్మాణానికి భూములిచ్చే రైతులు నష్టపోవడానికి వీల్లేదు...**

జాతీయ.. రాష్ట్రరహదారుల నిర్మాణం..విస్తరణకు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు భూములు.. భవనాలు ఇచ్చే రైతులు, యజమానులు ఎవరూ నష్టపోవడానికి వీల్లేదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. చీరాల–పిడుగురాళ్ల హైవే విస్తరణకు భూములిచ్చే రైతులకు కూడా గతంలో బైపాస్ నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు ఇచ్చినట్టే పరిహారం అందించాలని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. గంగన్నపాలెం, పసుమర్రు రైతులకు కలెక్టర్ తప్పకుండా



న్యాయం చేస్తారని, అవసరమైతే ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు కచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తానని ప్రత్తిపాటి తెలిపారు.

**ఎమ్మెల్యేకు రైతు సమస్యలపై మంచి అవగాహన ఉంది : కలెక్టర్ అరుణ్ బాబు**

ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు రైతుల్ని ఆదుకోవాలన్న సదుద్దేశంతో చిలకలూరిపేటలో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు ప్రత్యేకశ్రద్ధ తీసుకున్నారని కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటికి రైతుల సమస్యలపై మంచి అవగాహన ఉందన్నారు. రైతుల కు నష్టంలేకుండా వ్యాపారులు పొగాకు కొనాలని, రైతాంగంకూడా నాణ్యత ప్రమాణాలకు తగినట్టుగా బేళ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. తేమశాతం కూడా 20శాతం కంటే ఎక్కువగా లేకుండా చూడాలన్నారు. వ్యాపారులు కూడా సహృదయంతో రైతులకు నష్టం లేకుండా మంచి ధర ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జీ.డీ.సీ.ఎం.ఎస్ ఛైర్మన్ హరిబాబు నాయుడు, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, కూటమినేతలు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, వీర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, అంబటి సాంబాబు, మద్దుమలా రవి, అగ్రికల్చర్ అధికారులు, మార్క్ ఫెడ్ అదికారులు, కూటమి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఆరోగ్య పథకం ఎల్.ఎ.సి మెంబర్‌గా గుమ్మడి సీతారామయ్యచౌదరి



గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్: సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ (సి.జి.హెచ్.ఎస్) లోకల్ అడ్వైజరీ కమిటీ సభ్యునిగా గుంటూరుకు చెందిన విశ్రాంత సెంట్రల్ జి.ఎస్.టి సూపరింటెండెంట్ గుమ్మడి సీతారామయ్యచౌదరి ని నియమిస్తూ, సి.జి.హెచ్.ఎస్ అడిషనల్ డైరెక్టర్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవిలో ఆయన రెండేళ్ళ పాటు కొనసాగనున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు తరుపున నియమితులైన సీతారామయ్యచౌదరి ని శుక్రవారం సెంట్రల్ జి.ఎస్.టి కమిషనర్ సుజిత్ మల్లిక్ కన్నవారితోటలోని జి.ఎస్.టి భవన్ లో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మల్లిక్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య పరిరక్షణకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా సీతారామయ్యచౌదరి కృషి చేయాలని సూచించారు. సి.జి.హెచ్.ఎస్ పరిధిలోకి మరిన్ని ఎంప్యానల్డ్ ఆసుపత్రులను తీసుకురావాలని కోరారు. డిపార్ట్మెంట్ కు ఎనలేని సేవలు అందించిన సీతారామయ్యచౌదరి కి ఈ హోదా దక్కటం శాఖకు గర్వకారణమన్నారు.సి.జి.హెచ్.ఎస్, ఎల్.ఎ.సి మెంబర్ సీతారామయ్య చౌదరి మాట్లాడుతూ..ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు తన వంతు విశేషంగా కృషి చేస్తానన్నారు. సి.జి.హెచ్.ఎస్ లో సౌకర్యాల కల్పన కు పటిష్టమైన చర్యలు చేపడతామన్నారు. నగదు రహిత చికిత్సను పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలని, ఎటువంటి ఆరోగ్య సమస్యలకైనా సి.జి.హెచ్.ఎస్ వైద్య సదుపాయాన్ని అందిపుచ్చుకోవచ్చునని తెలిపారు. విశ్రాంత జీవితంలో సేవ చేసే బాధ్యత ఇచ్చిన సి.జి హెచ్ ఎస్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ రోహిణి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీతారామయ్యచౌదరిని పుష్పగుచ్ఛాలతో పలువురు ఉద్యోగులు అభినందించారు. కార్యక్రమంలో ఏ.పి సెంట్రల్ జి.ఎస్.టి పెన్షనర్ల సంఘ నేతలు టి.వివేకానంద, గద్దె తిలక్, పి.వి.సత్యనారాయణ, పి.కోటేశ్వరరావు, ఎన్.ఎస్. నగేష్ బాబు, కె.సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరాలలో మలేరియా ర్యాలీ





దుగ్గిరాల, మేజర్ న్యూస్ .దుగ్గిరాల గ్రామంలో శనివారం. పి హెచ్ సి ఆధ్వర్యంలో జిల్లా మలేరియా అధికారి మురళీకృష్ణ సుబ్బరాయణం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మురళీకృష్ణ పాల్గొని దోమల ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. నీరు నిల్వలు న్నచోట దోమలు గుడ్లు పెట్టి తమ సంతతి వృద్ధి చెందడం ద్వారా మలేరియా, డెంగ్యూ ,చికెన్ గున్యా, వ్యాధులు సంభవిస్తాయన్నారు. దోమల నిల్వలకు ఆస్కారం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మలేరియా రహిత భారత దేశాన్ని నిర్మిద్దాం అంటూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు .ఈ ర్యాలీ గ్రామంలో జండా చెట్టు,శివాలయం ,పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది. పి హెచ్ సి వైద్యులు ఏ .రెహమాన్, సబ్ యూనిట్ మలేరియా అధికారి వి, పున్నారెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వి .సుబ్బారావు ,ఆరోగ్య కార్యకర్తలు ,ఆశ కార్యకర్తలు,, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## పారిశుధ్యం పై తనిఖీ

పెదకూరపాడు (మేజర్ న్యూస్): పారిశుధ్యం పై ఎండిఓ సోమయాజులు,ఈవో పి ఆర్ డి శరత్ బాబు శనివారం పలు గ్రామాలలో తనిఖీ చేశారు.స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కింద మండలంలోని చిన్నమక్కెన,పొడపాడు గ్రామాలలో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఉదయాన్నే జరిగే పారిశుధ్య పనులను పరిశీలించిన తర్వాత ఆ గ్రామాలలో పాఠశాలల విద్యార్థులకు పరిసరాలు,పరిశుభ్రత, పారిశుధ్యం పై అవగాహన కల్పించారు.పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేత



పెదకూరపాడు (మేజర్ న్యూస్) : వ్యాసరచన పోటీలలో విద్యార్థిని, విద్యార్థులకు పి హెచ్ సి డాక్టర్ ఎస్ మౌనిక, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.మండలంలోని 75 తాళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు జరిగాయి.ఈ పోటీలో విజేతలకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపర్వైజర్ దిలీప్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### బీసీ కులాలకు రాజకీయ ప్రాధాన్యతతో పాటు

# చట్టసభల్లో ప్రత్యేక స్థానం కల్పించాలి

### - విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు పావులూరు హనుమంతరావు



గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్: బీసీ కులాల తృతీయ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం విశాఖపట్నంలోని పబ్లిక్ లైబ్రరీ ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర బీవీకే కాలేజ్ నందు జరుగుతుందని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరు హనుమంతరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులాల్లో ఇప్పటివరకు రాజకీయ ప్రాధాన్యత లేని కులాలకు చట్టసభలలో స్థానం కల్పించడమే ధ్యేయంగా ముఖ్యంగా రాజ్యాధికారం సాధనకై కొన్ని బీసీ కులాలు ఇప్పటికి చట్టసభలలో తమవాణి వినిపించుకోలేని పరిస్థితులలో వారందరికీ రాజకీయ ప్రాథమిక కల్పించాలి అని కోరుతూ ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించిన బిసి కులాలు మరియు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ కులాలకు చెందిన ప్రముఖ నాయకులు పాల్గొని చర్చిస్తారని తెలిపారు. 93 బిసి ఉపకలాలు ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీలకు కులాల ప్రాతిపదిక రిజర్వేషన్లు పెంచకుండా కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే కొన్ని రాజకీయ పార్టీలు 50 శాతం బీసీలను చట్టసభలో రిజర్వేషన్ కల్పిస్తామని ఆనాడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి,నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రతిర్మానాలు చేయడం జరిగిందని దానిని అసెంబ్లీలో తీర్మానించి పార్లమెంటు కూడా పంపించడం జరిగింది.అయితే దీన్ని కార్యరూపంలోకి దాల్చకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ముఖ్యంగా రాజకీయ పార్టీలు 50% చట్టసభల్లో సీట్లను బీసీలకు కేటాయించాలని రాజకీయ స్వార్థం కాకుండా బీసీలపై తమకున్న చిత్తశుద్ధి నిరూపించుకోవడానికి దీనిని పక్కాగా అమలు చేయాలని కోరారు. బీసీలలో సుమారు 145 కులాలు ఇప్పటికీ తమ సమస్యలను వినిపించుకోలేని పరిస్థితిలో ఉన్నాయని వీటన్నిటిని పరిగణలో తీసుకొని రాజకీయ పార్టీలు మరియు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ అన్ని బీసీ ఉపకులాలు కూడా 50% రిజర్వేషన్ అమలు చేసే దిశగా అడుగులు వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఈ సమావేశంలో బీసీ కులాల జనగణన, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు అమలు చేయటం, ముఖ్యంగా బీసీలకు రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని, బీసీలకు బీసీలకు చట్ట సభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని మహిళా రిజర్వేషన్లను బీసీ మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని వివిధ అంశాలను ఈ సమావేశం చర్చించడం జరుగుతుందని ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొని బిసి వేదిక నిర్మాణం, నిర్వహణ, పార్టీ ప్రాతిపదికన ముందుకు వెళ్ళటం బీసీ ల జనాభా దామాషా ప్రకారం మన సీట్లు మనవే..మన ఓట్లు మనకే.. నినాదంతో ముందుకు వెళ్ళటానికి కావలిసిన విధి విధానాలు, సూచనలు సలహాలు, మరియు వారి భాగస్వామ్యం కొరకు అవలభించవలిసిన రూప కల్పన లో భాగస్వామ్యలు కావలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంటూరి బాబ్జి నంద, నాగుడి సాంబశివరావు, గొల్లపల్లి లలిత్ కుమార్, వేముల శివ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 5న జాతీయ లోక్ అదాలత్

### - న్యాయమూర్తి ప్రవళిక



పిడుగురాళ్ళ మేజర్ న్యూస్: పిడుగురాళ్ల, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ,ఆంధ్రప్రదేశ్,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి ఆదేశాల మేరకు ది.05-07-2025 ఒకటవ శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ, పిడుగురాళ్ళ,వారి ఆధ్వర్యంలో స్థానిక సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లుగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ కమ్ సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ టి ప్రవల్లిక, ఓ ప్రకటనలో తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సేవాధికార సంస్థ చైర్ పర్సన్ కమ్ సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ టి ప్రవల్లిక మాట్లాడుతూ పిడుగురాళ్ళ కోర్టు పరిధిలోని కక్షిదారులు ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ పడదగిన క్రిమినల్ కేసులు,సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు,ఎక్సైజ్ కేసులు, కుటుంబ తగాదాలు,ప్రి లిటిగేషన్ కేసులు ముందస్తు వాజ్యములను తదితర కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చునని తెలియజేశారు.

## కోణంకి, పాత గణేశుడు విద్యుత్ వ్యవసాయానికి ఊరట

పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ : కోణంకి, పాత గణేశుడు 33/11కెవి విద్యుత్ ఉపకేంద్రాలలో కొత్త గా బిగించిన వ్యవసాయ ఫీడర్ బ్రేకర్ లను మాచర్ల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూతలపాటి సింగయ్య ప్రారంభించారు. ఆర్.డి.యస్.యస్ పథకం క్రింద 45లక్షల తో వీటిని ఏర్పాటు చేశారు. అధిక లోడుతో తరుచూ విద్యుత్ సరఫరా లో అంతరాయాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు ఆ ఇబ్బందులు తొలగి పోతాయి. రైతులకు పగటిపూట 9 గంటల కరెంటు ఇవ్వాలనే మాటకు గౌవర్నమెంటు కట్టుబడి ఉన్నామని, అధిక లోడు వలన వస్తున్న లైన్ నష్టాలు తగ్గించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల రూరల్ ఎఇ లక్ష్మణ్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.



## జూలై 5 న జాతీయ లోక్ అదాలత్



సత్తెనపల్లి మేజర్ న్యూస్: జూలై 5 మొదటి శనివారం నాడు సత్తెనపల్లి మండల న్యాయసేవా కమిటి ఆధ్వర్యంలో అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని కక్ష దారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని రాజీ పడదాగు కేసుల్లో రాజీ చేసుకోవాలని న్యాయసేవాధికారి సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ వి. విజయకుమార్ రెడ్డి తెలిపారు. ఈ లోక్ అదాలత్ నందు సివిల్ తగాదాలు, బ్యాంకు కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మనోవర్తి కేసులు, చెక్కు బౌన్సె కేసులు, రెవెన్యు కేసులు మరియు ప్రీ- లిటిగేషన్ కేసులు పరిష్క రించ బడును. ప్రజలు జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఈ అవకాశమును వినియోగించుకొని కోర్టులలో పెండింగు ఉన్న కేసులను రాజీ చేసుకొన వలసినదిగా కోరారు.

## ముఖ్య శాఖలకు సంబంధించిన మంత్రులను కలిసిన కన్నా





సత్తెనపల్లి మేజర్ న్యూస్: మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,అర్బన్ డవలెప్మెంట్ మంత్రివర్యులు పొంగూరి నారాయణ, మైన్స్ & జియాలజీ, ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, రవాణా క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విజయవాడ కార్యాలయంలో కన్నా లక్ష్మీ నారాయణ మర్యాదపూర్వకంగా కలిసారు. సత్తెనపల్లి నియోజకవర్గ అభివృద్ధి గురించి పలు కీలక అంశాలపై చర్చించారు.

### గంజాయి విక్రయిస్తున్న

## ఇద్దరు వ్యక్తులు అరెస్ట్





పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :వినుకొండ పట్టణంలోని మసీదు మాన్యం ప్రాంతంలో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారువారి వద్ద నుంచి రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారువినుకొండ పట్టణ ఎస్సై నమీర్ బాషా తెలిపిన వివరాల ప్రకారం, పులి నాగేంద్రం అనే మహిళ, శీలం నాగరాజు అనే వ్యక్తి మసీదు మాన్యం ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి చేయగావారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి సుమారు రెండు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నమీర్ బాషా తెలిపారు.అరెస్ట్ చేసిన నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. అక్రమ గంజాయి విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఎస్సై నమీర్ బాషా తెలిపారు.

## మానవత్వాన్ని చాటుకున్న సంఘమిత్ర సిరాజుద్దీన్

- 100 నిరుపేద కుటుంబాలకు భోజనం మరియు పుస్తకాలు పంపిణీ



గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్: ప్రపంచ బధిర వికలాంగుల దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ సీనియర్ సభ్యులు "సంఘ మిత్ర" మహమ్మద్ సిరాజుద్దీన్ ఆర్థిక సహాయంతో వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ మరియు శ్రీకృష్ణ అకాడమీ ఆధ్వర్యంలో నాయుడుపేట,డంపింగ్ యార్డ్ నందు నివసిస్తున్న నిక్రుష్టులైన నిరుపేదలకు మధ్యాహ్న భోజనం కార్యక్రమం మరియు పిల్లలకు విద్య ఉపకరణాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సీనియర్ సభ్యులు "సంఘ మిత్ర" మహమ్మద్ సిరాజుద్దీన్ పాల్గొని అక్కడి ప్రజలకు వారి అమూల్యమైన సందేశాన్ని అందించి,ఆ ప్రాంత ప్రజల విశ్రాంతి నిమిత్తం ఐదు లక్షలతో ఒక ఆడిటోరియం నిర్మించడానికి ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వానికి తెలుపుతామన్నారు. ట్రస్ట్ చైర్మన్ పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ మాట్లాడుతూ చూపు లేకపోయినా,మాట వినికిడి లోపం ఉన్నప్పటికీ, ప్రపంచంలో మొట్టమొదటి గ్రాడ్యుయేట్ గా పేరుగాంచిన,బధిర దివ్యాంగుల సంక్షేమం కోసం తనజీవితాన్ని అంకితం చేసిన హెలెన్ కెల్లర్ జయంతి సందర్భంగా జూన్ 27న బధిర వికలాంగుల దినోత్సవం జరుపుకుంటాం అని అన్నారు. అనంతరం అక్కడి అ ప్రజలతో కలిసి సిరాజుద్దీన్ మరియు శ్రీకృష్ణదేవరాయ యాదవ్ లు మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణకు కాలుష్యం నివారణకు మొక్కలు ఎంతగానో దోహదపడతాయని కావున మొక్కలు నాటడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాశం సర్దార్ అభినంద్ యాదవ్, కుర్ర శ్రీనివాస్ యాదవ్, కోనంకి మురళీ కృష్ణ యాదవ్, కె బాలరాజు, బొడ్డుపల్లి కోటేశ్వరరావు (పల్నాడు జిల్లా సోషల్ వెల్ఫేర్), జీవన్, ఉప్పలపాటి భాస్కర్ మరియు శ్రీకృష్ణ అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు.


### న్యాయమూర్తి ప్రవళిక ఆధ్వర్యంలో

## న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు



పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశానుసారం మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,గుంటూరు వారి సూచనల మేరకు పిడుగురాళ్ళ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ టి.ప్రవళిక ఆధ్వర్యములో పిడుగురాళ్ళ బార్ అసోసియేషన్ వారి సహకారం తో న్యాయ అవగాహనా సదస్సు శనివారం స్థానిక మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ పాఠశాల నందు నిర్వహించడం జరిగినది. ఈ న్యాయ అవగాహనా సదస్సు నందు న్యాయమూర్తి టి. ప్రవళిక గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి మాట్లాడుతూ అవగాహన కల్పించారు యువత చేడు వ్యసనాలకు దూరంగా వున్నపుడే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని,సరైన ప్రణాళిక తో లక్ష్యసాధనలో విద్యార్థులు విజయపథంలో దూసుకుపోవాలని అన్నారు.మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, సమయాన్ని వృధా చేయకుండా భావి భారత పౌరులుగా ఎదగాలని అన్నారు.మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ పాఠశాల హెడ్ మాస్టర్ మాట్లాడుతు మా హై స్కూల్ కి వచ్చి పిల్లలకు అమూల్యమైన సలహాలను ఇచ్చిన న్యామమూర్తి కి న్యాయవాదులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమములో బార్ అసోసియేషన్ సెక్రటరీ కోపూరి వెంకటేశ్వర్లు, న్యాయవాదులు మందా జాకబ్,ప్యానెల్ న్యాయవాది జి.రమేష్,పారా లీగల్ వాలంటీర్ పి.నవ్య, వి.రామకృష్ణ,పోలీస్ సిబ్బంది,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు,పుర ప్రముఖులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమమును విజయవంతం చేసిన బార్ అసోసియేషన్ సభ్యులకు న్యాయమూర్తి టి.ప్రవళిక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్, సాగు పై అవగాహన సదస్సు



మాచవరం, మేజర్ న్యూస్ : మాచవరం మండలంలోని పిన్నెల్లి గ్రామంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ అవగాహన సదస్సును ఉద్యాన శాఖ , వ్యాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సమూయుక్తంగా నిర్వహిస్తున్నారని ఉద్యాన శాఖ అధికారిని అంజలి భాయ్ అన్నారు. .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, యరపతినేని శ్రీనివాసరావు గురజాల శాసనసభ్యులు, సీఐ. వెంకట రావు , జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు యం. రామ మోహన రావు , వైస్ ప్రెసిడెంట్ వ్యాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, యం.నగేష్ డాట్ సెంటర్ శాస్త్రవేత, యం. నవీన్ ఏరియా మేనేజర్ యం. అంజలి బాయి ఉద్యాన శాఖధికారిణి, పిడుగురాళ్ల హాజరవుతున్నారు. .కావున ఈ కార్యక్రమానికి ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులు, కొత్తగా సాగు చేస్తున్న రైతులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరు అయ్యి వారి యొక్క సలహాలు,సూచనలు మరియు మీయొక్క సందేహాలకు పరిష్కారం తెలుసుకొనవలసినదిగా ఉద్యాన శాఖ అధికారిని అంజలి భాయ్ తెలిపారు.

### తల్లికి వందనంపై

## వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు





దుగ్గిరాల, మేజర్ న్యూస్ .దుగ్గిరాల గ్రామంలోని బాలికోన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. శోభా దేవి ఆధ్వర్యంలో తల్లికి వందనం పై చిత్రలేఖనం, వ్యాసరచన పోటీ లను నిర్వహించారు. వ్యాసరచన ,వక్తృత్వం, చిత్రలేఖనం, పాటలు తదితర పోటీల్లో. విద్యార్థులు పాల్గొన్నారు. . తదనంతరం విద్యార్థు నులు చే డ్రిల్ నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థు నులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శోభా దేవి,,ఉపాధ్యాయులు ,విద్యార్థు నులు పాల్గొన్నారు.



## వి వి పాట్స్ గోడౌన్ ను

# తనిఖీ చేసిన ఆర్డీఓ

గుంటూరు, మేజర్ న్యూస్: త్రయిమాసిక తనిఖీల్లో లో భాగముగా రేపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు భద్ర పరచబడిన ఈవీఎం వి వి పాట్స్ గోడౌన్ ను రెవిన్యూ డివిజనల్ అధికారి, గుంటూరు కె.శ్రీనివాస రావు మార్కెట్ యార్డ్ నందు భద్రపరచిన వి వి పాట్స్ గోడౌన్ ను శనివారం గుర్తింపు పొందిన రాయకీయ పార్టీల ప్రతినిధులు సమక్షములో ఓపెన్ చేసి గోడౌన్ నందు గల భద్రతా ప్రమాణాలను తనిఖీ చేసశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ , ఫిరంగిపురం, జె. ప్రసాద రావు ఆర్ అండ్ బి ఏ ఈ డి. అరుణ కుమారి, అగ్నిమాపక శాఖ నుంచి రాము, ఆర్. అండ్ బి ( ఎలక్ట్రికల్ ) ఎం. అరుణ్ కుమార్ , విద్యుత్ శాఖ నుంచి , లైన్ ఇన్స్పెక్టర్ ఫిరంగిపురం, వి. శివకుమార్ , గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కారంపూడి మండలంలో

# కేంద్ర బృందం పర్యటన



కారంపూడి, మేజర్ న్యూస్ : కారంపూడి, పెదకొదమగుంట్ల గ్రామ పంచాయతీలను యస్. యస్.జి 2025 కేంద్ర బృందం శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పారిశుధ్యము, యస్ డబ్ల్యూపీసీ షెడ్ నిర్వహణ, తడి చెత్త వాడకం, మరుగుదొడ్ల వినియోగం గురించి విచారించారు. అలాగే పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహణ, అంగన్వాడీ సెంటర్స్ లో మరుగుదొడ్ల నిర్వహణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర లో మరుగుదొడ్ల నిర్వహణ, ప్రార్ధన మందిరంలో మరుగుదొడ్ల నిర్వహణ గురించి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరెడ్డి, ఆర్ డబ్ల్యూయస్ ఏఈఈ నాగేశ్వరావు, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు, సర్పంచ్ సరస్వతి బాలు నాయక్, కార్యదర్శులు కసిన్యా నాయక్, రామరాజు, పంచాయతీరాజ్ డిప్యూటీ డైరెక్టర్, స్వచ్ఛ సర్వేక్షన్ సభ్యులు, జిల్లా కోఆర్డినేటర్ నవీన్ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లిలో పురోహితుడుపై దాడి



సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణంలోని ఆషాడ మాసంలో చేసుకునే పూజా కార్యక్రమాలు సందర్భంగా ఆర్యవైశ్యుల కల్యాణ మండపంను, అడిగేందుకు వెళ్లి, శ్రీ కన్యకా పరమేశ్వరి టెంపుల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు కొండలును సాయి కృష్ణ శర్మ కలిశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు కొండలు పురోహితుడు సాయి కృష్ణను లావాపేక్షతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారంటూ దుర్భాషలాడుతు, దాడికి యత్నించారంటూ సత్తనపల్లి డిఎస్పి కి ఫిర్యాదు చేసిన వేద గాయత్రి పురోహితుల బ్రాహ్మణ సంఘం.





## నందిగామలో

# ఘన వ్యర్థాల నిర్వహణపై ఒక రోజు శిక్షణ

సత్తెనపల్లి మేజర్ న్యూస్: మండలం నందిగామ గ్రామం లోని సుప్రీం లోకల్ ట్రైనింగ్ సెంటర్ (మోడల్ ఎస్ డబ్ల్యూ పీ సి షెడ్) లో సత్తెనపల్లి నియోజకవర్గం లోని సత్తెనపల్లి , రాజుపాలెం, ముప్పాళ్ళ, నకరికల్లు మండలాల డిప్యూటీ ఎంపిడిఓ లు, గ్రామ పంచాయతీ ల కార్యదర్శులకు గ్రామాల్లో ఘన వ్యర్థాల సమర్ధ నిర్వహణ అంశాలపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమాల ప్రాధాన్యత ను గురించి వివరించారు. ఘన వ్యర్థ రహిత గ్రామ పంచాయతీలుగా ఎలామారాలో వివరించారు. ఈలక్ష్యాన్ని చేరుకోవడం కోసం ఏ విధం గా కృషి చేయాలో వెల్లడించారు. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్రమోడి స్వచ్ఛత ను దైవత్వం తో పోల్చినట్టు గుర్తు చేశారు. గౌరవ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి స్వర్ణాంధ్ర – స్వచ్ఛఆంధ్ర కార్యక్రమ లక్ష్యాలను చేరుకోవడం కోసం పంచాయతీ కార్యదర్శులు, హరిత రాయబారులు చేయవలసిన కృషి గురించి వివరించారు. సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రత బాట పట్టాలని పిలుపునిచ్చారు. సత్తెనపల్లి డిప్యూటీ ఎంపిడిఓ ఎ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛత లక్ష్యాలను చేరుకోవడం లో ప్రజల పాత్ర కూడా కీలకం అని పేర్కొన్నారు. ఇళ్ళ వద్దకు వచ్చే హరిత రాయబారులకు ప్రజలు సహకరిస్తే తడి చెత్త, పొడి చెత్త సేకరణ సజావుగా జరుగుతుందని, తద్వారా వీధులు, గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని పేర్కొన్నారు. ముప్పాళ్ళ డిప్యూటీ ఎంపిడిఓ రూపవతి బిన్ – బ్యాగ్ విధానం లో ఇంటింటి నుండి చెత్త సేకరణ విధానం గురించి వివరించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు పూర్తి స్థాయి లో పనిచేయడానికి అవసరమైన అంశాల గురించి వివరించారు. నకరికల్లు ఇన్చార్జి డిప్యూటీ ఎంపిడిఓ కె వి ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జన్మభూమి కోసం గాంధీజీ కలలు కన్న స్వచ్ఛత చర్యలు చేపట్టాలన్నారు. వెర్మి కంపోస్టు తయారు చేయు విధానం గురించి వివరించారు. నందిగామ పంచాయతీ కార్యదర్శి కుంభ వెంకటేశ్వర్లు తడిచెత్త, పొడి చెత్త సేకరణ, వేరు చేయడం, పొడి చెత్త ను రకాల వారీగా వేరుచేయడం, భద్ర పరచడం తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. ఐటీసీ రిసోర్స్ పర్సన్ సిహెచ్ బొల్లయ్య మాట్లాడుతూ నందిగామ ను పారిశుధ్య కార్యక్రమాల్లో మోడల్ గ్రామ పంచాయతీ గా తీర్చి దిద్దిన విధానము గురించి వెల్లడించారు. నియోజక వర్గం లోని అన్ని గ్రామాలు స్వచ్ఛత లక్ష్యాలను చేరుకుని, ఆరోగ్య వంతం గా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పనితీరు గురించి , కేంద్రం లో జరిగే కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. గ్రామం లో నడక కార్యక్రమాన్ని నిర్వహించి ఇళ్లు, వీధుల నుండి తడి చెత్త, పొడి చెత్త లను సేకరించడం, చెట్ల కింద ఆకులను, వ్యవసాయ అవశేషములను సేకరించుట గురించి అవగాహన కల్పించారు.

## జల్ జీవన్ మిషన్ పనుల తీరుపై

# నియోజకవర్గాల వారీగా వివరాలు అందించండి

### – గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు, మేజర్ న్యూస్: జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల సమన్వయంతో సక్రమంగా అమలు జరిగేలా పకడ్బందీ ప్రణాళిక ప్రకారం కృషి చేస్తున్నామని కేంద్ర గ్రామీణ అభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా స్థాయి అభివృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశంలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ , జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రీస్టీనా, శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, బూర్ల రామాంజనేయులు, గళ్లా మాధవి , జీయంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు తో కలసి పాల్గొన్నారు. జిల్లాలో జాతీయ రహదారుల ప్రాజెక్టులు,



ఆర్వోబీలు, ఆర్ యూ బీలు, అమృత్ పథకం, జల్ జీవన్ మిషన్, అయూష్మాన్ భారత్ , సూర్య ఘర్ , ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం అమలు తీరుపై సంబంధిత శాఖ అధికారులతో కేంద్ర

# పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న అధికారులు



దుగ్గిరాల, మెజర్ న్యూస్ .దుగ్గిరాల గ్రామంలో పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ ను మండల అధికారులు నిర్వహిస్తున్నారు. వేకువజాము నుండే పంచాయతీ సిబ్బంది తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ పంచాయతీ సిబ్బందిని. ఇండ్ల వద్ద సేకరించే విధంగా విధులు నిర్వహించారు పంచాయతీ పరిధిలో నూటికి నూరు శాతం శుభ్రతను పాటించే దిశగా ప్రజలలో అవగాహన కల్పిస్తూ అధికారులు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇస్తూ తడి చెత్తను పొడి చెత్తను విడివిడిగా పంచాయతీ సిబ్బందికి అందజేయాలని కోరుతున్నారు .దుగ్గిరాల గ్రామంలో పారిశుధ్యం పై. స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ నూటికి నూరు శాతం అమలు చేస్తూ మండలంలోని కాక నియోజకవర్గ స్థాయిలో నే ప్రథమంగా ఉండేవిధంగా మండల అధికారులు ఆ దిశగా కృషి చేస్తున్నారు .రోడ్లపై చెత్త చెదరాన్ని ఎప్పటికప్పుడు తొలగిస్తూ ,కాలువల్లోనీరు పారుదుల అయ్యేవిధంగా డ్రైనేజీను మెరుగుపరుస్తూ గ్రామంలో పరిశుభ్రతను పరిశుభ్రత గా రోడ్లు రహదారుల ను సుందరంగా ఉండే విధంగా తీర్చి దిద్దే దిశ. గాఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి కె. వివేకానందలు కృషి చేస్తున్నారు.

## ఎఫ్‌సిఐ గోడౌన్ల సామర్థ్యం పెంచుతాం

### నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడి




**గుంటూరు, మేజర్ న్యూస్ :** విజయవాడలోని, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రీజనల్ ఆఫీసులో శనివారం జరిగిన రాష్ట్రస్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత, ఎఫ్‌సిఐ ఆంధ్రప్రదేశ్ చైర్మన్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. స్టేట్ వేర్ ఏపి స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర రావు, అధికారులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు అధ్యక్షత వహించారు. పలు అంశాలపై చర్చ జరిగింది. ప్రధానంగా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను, రాష్ట్ర పౌర సరఫరాల శాఖను మరింత అనుసంధానం చేస్తూ రైతులకు ఉపయోగపడే ప్రణాళికలపై చర్చించారు. రాష్ట్రంలోని గోడౌన్స్ సామర్థ్యాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో ఎఫ్సీఐ తరఫున ప్రస్తుతం ఎంత ధాన్యాన్ని సేకరిస్తున్నారు, ఇంకా ఎంత వెసులుబాటు ఉంది అనే అంశంపై చర్చించారు. రాష్ట్రంలో ఎఫ్ సిఐ తరఫున సేకరించేందుకు 25 లక్షల మెట్రిక్ టన్నుల వరకు అవకాశం ఉంది, కానీ గత ఏడాది పది లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించారు, దీన్ని మెరుగుపరిచే విధంగా చర్చించారు. గోడౌన్లకు సోలార్ రూఫ్ లను ఏర్పాటుచేసి 60 మెగావాట్ల సోలార్ ఎనర్జీని ఉత్పత్తి చేసే ప్రణాళికను ముందు తీసుకెళ్లే విధంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాన్ని సాధించే అంశంపై చర్చించారు. ఆహార వ్యవస్థలో ప్రస్తుతం జరుగుతున్న క్వాలిటీ కంట్రోల్ ను మెరుగుపరిచే అంశంపై చర్చించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను పటిష్ట పరిచే విధంగా.. రైతులు, మిల్లర్స్ తో సలహాలు స్వీకరిస్తామని ఎంపీ కృష్ణదేవరాయలు పేర్కొన్నారు. తదుపరి సమావేశానికి వీటన్నిటిలో పురోగతి సాధించే విధంగా కృషి చేయాలని చైర్మన్ హోదాలో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు అధికారులను కోరారు.

## పరిసరాల పరిశుభ్రతే ప్రభుత్వ ధ్యేయం



**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండలకేంద్రంలో పరిసరాల పరిశుభ్రతకై ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపీడీఓ శివప్రసాద్ తెలిపారు. పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం దుర్గి మండలంలోని గ్రామ పంచాయతీలలో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. కోలగుట్ల గ్రామ సచివాలయ పరిధిలో పారిశుధ్య పనులను ఎంపీడీఓ శివప్రసాద్, డిప్యూటీ ఎంపీడీఓ సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత. ప్రతి ఒక్కరూ పాల్గొని స్వచ్ఛతలో భాగస్వాములవ్వాలన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్లకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. డిప్యూటీ ఎంపీడీఓ సత్యప్రసాద్ మాట్లాడుతూ.. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా వడగట్టాల్సిన అవసరం ఉందన్నారు. స్వచ్ఛ సంకల్పం ట్రాక్టర్‌ల ద్వారా ఈ చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలని సూచించారు. వీధుల్లో తిరుగుతున్న ప్రజలకు మళ్లీ అవగాహన కల్పించారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో లేదా మురికి కాలువల్లో వేయరాదని హెచ్చరించారు. ఇలా చెత్త వేయడం వల్ల ఈగలు, దోమలు పెరిగి ప్రజలు వ్యాధులకు గురవుతారని వివరించారు. మండలంలోని ప్రతి గ్రామాన్ని చెత్తరహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గ్రామ సెక్రటరీలు, సర్పంచ్‌లు, వీఆర్వోలు, పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇ... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

# చిలకలూరి పేటలో నల్ల బర్లీ కొనుగోలు కేంద్రం ప్రారంభం





**పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** శనివారం ఉదయం చిలకలూరి పేట కొత్త మార్కెట్ యార్డులో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు జిల్లాలో రెండవ నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. యడ్లపాడులో ఇదివరకే కొనుగోలు కేంద్రం ప్రారంభించి రైతుల నుంచి నల్లబర్లీ కొనుగోళ్లు ప్రారంభించామని, రైతుల సౌకర్యార్థం రెండవ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు మాట్లాడుతూ రైతుల డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని, ఎమ్మెల్యే సూచన మేరకు రైతులకు మూడు రకాల ధరలు నిర్దేశించామన్నారు. ఇప్పటివరకూ నాణ్యతను బట్టి రూ.60, రూ.120 ధర చెల్లిస్తుండగా.. ఇక నుంచీ మధ్యస్థంగా రూ.90 ధర సైతం అందుబాటులో ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తేమ 20 శాతం మించకుంటే ఎక్కువ ధర దక్కుతుందన్నారు. బేళ్ల బరువు 25 కేజీల నుంచి 150 కేజీల మధ్యలో ఉండేలా చూసుకోవాలన్నారు. తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకుని, ఇంటి వద్దే గ్రేడింగ్ చేసిన పొగాకును కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు.

**రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే ప్రత్తిపాటి**

పుల్లారావు రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం జిల్లాలో అనుమతి లేకుండా నల్లబర్లీ సాగు చేసిన రైతుల నుంచి కొనుగోళ్లు చేపట్టిందని చిలకలూరి పేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. గ్రేడింగ్ చేసుకుంటే రైతులకు సరైన ధర దక్కుతుందని సూచించారు. రైతులు ప్రభుత్వ అనుమతి లేదా ప్రైవేటు కంపెనీలతో స్పష్టమైన ఒప్పందం లేకుండా నల్లబర్లీ సాగు చేయొద్దని సూచించారు. రూ.300 పంట కొనుగోళ్లకు సంబంధించిన నిధులు ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసిందన్నారు. గత ప్రభుత్వ హయాంలోని రూ.1700 కోట్ల బకాయిలు చెల్లించామన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ జీఎం టి.నరసింహ రెడ్డి, జీడీసీఎంఎస్ చైర్ పర్సన్ హరిబాబు, రైతులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలు అడ్డుకున్న జనసేన



**యడ్లపాడు, మేజర్ న్యూస్ :** జనసేన కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నా ప్రజాహితం కోసం అధికారులు చేసే తప్పులను ప్రశ్నిస్తామని,అక్రమాలను అడ్డుకుంటామని జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు.జనసేన నేతలతో కలిసి ఆయన మండలం లోని చంగిస్ ఖాన్ పేట పంచాయతీ పరిధిలోని అసైన్డ్ భూముల్లో నిర్వహిస్తున్న అక్రమ మట్టి తవ్వకాలను శనివారం అడ్డుకున్నారు.ఘటనా స్థలంలో మట్టి తరలిస్తున్న టిప్పర్ డ్రైవర్లను మట్టిని ఎక్కడికి తరలిస్తున్నారో ప్రశ్నించగా తమకు తెలియదని చెప్పారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ అక్రమ మట్టి తవ్వకాలపై స్థానికుల ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించినట్లు చెప్పారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలు జరుపుతున్న పరిసరాలు తమను చూసి అక్రమార్కులు తవ్వకాలు నిలిపివేసినట్లు చెప్పారు.అసైన్డ్, అటవీ భూములు ఎకరాల విస్తీర్ణంలో చెరువులుగా మారాయన్నారు. ఓ పక్క కూటమి ప్రభుత్వం స్థానికంగా ఉన్న కొండవీడును పర్యాటకంగా అభివృద్ధి చేస్తుంటే.. మైనింగ్ మాఫియా అక్కడి పర్యావరణానికి తీవ్రంగా నష్టం చేస్తున్నారని విమర్శించారు.ఘటనపై యడ్లపాడు తహసీల్దార్ విజయశ్రీకు ఫోన్లో సమాచారం అందించగా తాను 10 నిమిషాల్లో ఘటనా స్థలానికి వస్తానని, మట్టి తరలిస్తున్న టిప్పర్ల తాళాలను స్వాధీనం చేసుకోమని చెప్పారని,గత వైకాపా ప్రభుత్వ దుర్మార్గపు పాలన వాసనలు ప్రభుత్వం మారినా ఇంకా పోలేదన్నారు.అధికారులు ప్రజల కోసం పని చేయాలే తప్ప అక్రమార్కుల కోసం కాదన్నారు.అక్రమాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్కు ఫిర్యాదు చేస్తామన్నారు.అనంతరం టిప్పర్ల డ్రైవర్ల నుంచి స్వాధీనం చేసుకున్న తాళాలను స్థానిక వీఆర్వోకు అప్పగించారు. కార్యక్రమంలో జనసేన చిలకలూరిపేట ఇంఛార్జి తోట రాజారమేష్ జనసేన నేతలు షేక్ సుబానీ,రామారావు, హనుమంతరావు, పఠాన్ ఖాధర్బాషా, జ్యోతి, బాలు,శరత్, లీలా కిషోర్, షేక్ మునీర్ హసన్ తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి తిరునాళ్లపై అధికారులతో చీఫ్ విప్ జీవి సమీక్ష



**వినుకొండ మేజర్ న్యూస్ :** జులై-6 తేదీన వినుకొండ కొండపై వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి తిరునాళ్ల తొలి ఏకాదశి పండుగను అత్యంత వైభవంగా జరిపేందుకు అధికారులు సమిష్టిగా పనిచేసే భక్తులకు మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఆదేశించారు. తొలి ఏకాదశి కొండ తిరునాళ్ల సందర్భంగా శనివారం మునిసిపల్ సమావేశ మందిరంలో నరసరావుపేట ఆర్డీవో మధులత అధ్యక్షతన అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించగా చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి అత్యంత చారిత్రాత్మక చరిత్ర కలిగి ఉందని, స్వామివారిని దర్శించుకుని మొక్కలు తీర్చుకునేందుకు వేలాదిగా తరలివస్తారని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, అందుకు అధికారులు బాధ్యతగా సమిష్టి కృషితో సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. మెట్ల మార్గంలో వెళ్ళు భక్తులతో పాటు, మెయిన్ బజార్ నుండి చిన్న కొండపైకి వెళ్లే భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే భక్తులకు మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ తదితర స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి భక్తులకు త్రాగునీరు, అన్నదాన ప్రసాదాలు, సౌకర్యాలు కల్పిస్తూ సేవలు అందించడం అభినందనీయమన్నారు. సమీక్షా సమావేశంలో జిడిసిసి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, మునిసిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, తాసిల్దార్ సురేష్, ఎండోమెంట్ ఈవో, ఆలయ కమిటీ అధ్యక్షులు, వినుకొండ నియోజకవర్గం లోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టొబాకో రహిత సమాజంగా తీర్చడమే లక్ష్యం



**వినుకొండ మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ టుబాకో రహిత సమాజంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా ఈ శనివారం రోజు పెద్ద కంచర్ల గ్రామంలో జరిగినటువంటి ఒక పాఠశాలలో ఆ ఊరికి గవర్నమెంట్ హాస్పటల్ కు సంబంధించిన డాక్టర్స్ వాటిపైన ఆ స్కూల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నాగేశ్వరావు నాయక్ టుబాకో ఉద్దేశించి మాట్లాడుతూ పొగాకు వాటికి సంబంధించిన ప్రొడక్ట్స్ జరుగుతున్న నష్టాలను ఈ నష్టాలు ప్రజలకు ఎలాంటి హాలు చేస్తున్నాయి దాని వల్ల ఎన్ని కుటుంబాలు నాశనం అవుతున్నాయి వాటి మీద పిల్లలకు స్పష్టంగా వివరించారు పొగాకు దానికి అనుబంధ అండ్ తంబాకు ఇలాంటి వాటిపైన జరుగుతున్న నష్టాలు ఏర్పాటు చేసి దానిని ఉద్దేశించి ఎలాంటి నష్టాలు జరుగుతాయో విద్యార్థులను రాసి వాటిపైన ఒక పరీక్ష నిర్వహించగా దానిలో ఉత్తీర్ణులైన వారికి బహుమతి ప్రధానం చేశారు.